డేంజర్ పిల్ల డెకాయిట్‌గా మారితే

అడివి శేష్, శ్రుతి హాసన్ మెగా పాన్-ఇండియా యాక్షన్ డ్రామా చిత్రం టైటిల్‌ను రివీల్ చేశారు. ఈ చిత్రానికి 'డకాయిట్' అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. ఈ మెగా ప్రాజెక్ట్‌ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలంలో చిత్రీకరిస్తున్నారు. అడివి శేష్ 'క్షణం', 'గూఢచారి'తో సహా పలు తెలుగు బ్లాక్‌బస్టర్‌లకు ఫోటోగ్రఫీ అందించిన షానీల్ డియో ఈ చిత్రానికి దర్శకుడు!!

నా కెరీర్‌లో గొప్ప విజయాలన్నీ తెలుగులోనే వచ్చాయి

సంయుక్త మీనన్

తెలుగులో వందశాతం సక్సెస్ రేట్ ఉన్న కథానాయిక సంయుక్త మీనన్. ఇక్కడ ఆమె చేసిన బీమ్లానాయక్, బింబిసార, సర్, విరూపాక్ష అన్నీ విజయాలే. త్వరలో 'డెవిల్' రాబోతున్నది. ఈ సినిమా కూడా సెంటిమెంట్‌ని కొనసాగించడం ఖాయమని చిత్రయూనిట్ నమ్మకం వ్యక్తం చేస్తున్నది. ఇదిలావుంటే తన పాత్రల గురించి, సక్సెస్‌ల గురించి సంయుక్త ఇటీవల మాట్లాడింది. ' పద్నాలుగు సినిమాలు మలయాళంలో చేశాను. తెలుగు, తమిళ భాషల్లో చెరో నాలుగు చేశాను.

నా కెరీర్‌లో గొప్ప విజయాలన్నీ తెలుగులోనే వచ్చాయి. అందుకే తెలుగు నాకు లక్కీయస్ట్ ఇండస్ట్రీ. పైగా చేసిన నాలుగు సినిమాల్లోనూ విభిన్న పాత్రలే. 'బ్లీమ్లానాయక్'లో సాధారణ గృహిణిగా నటించాను. 'బింబిసార'లో యువరాణిగా ఫోక్‌లర్ కేరక్టర్ చేశాను. 'సర్'లో సామాజికదృక్పథం కలిగిన ఉపాధ్యాయురాలిని. 'విరూపాక్ష'లో మీకు తెలిసిందే.. అన్నీ పొంతన లేని పాత్రలే. రానున్న 'డెవిల్' పీరియాడికల్ ఫిల్మ్. అందులో పాత్ర గురించి ఇప్పుడే రివీల్ చేయదలచుకోలేదు. భిన్నమైన పాత్ర అని మాత్రం చెప్పగలను. తెలుగులో చేసిన సినిమాలన్నీ హిట్స్ అవ్వడం. అన్నీ పొంతన లేని పాత్రలవ్వడం నా అదృష్టం' అంటూ చెప్పుకొచ్చింది సంయుక్త.

అందరి అంచనాలను అందుకుంటుంది

హొంబలే ఫిలిమ్స్ అధినేత విజయ్ కిరగందూర్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్'. అన్‌కాంప్రమైజ్డ్ బడ్జెట్‌తో అందరూ ఆశ్చర్యపోయే ప్రొడక్షన్ వేల్యూస్‌తో సినిమాలను నిర్మిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ హొంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది. మోస్ట్ అవెయిటెడ్ మూవీగా అనౌన్స్‌మెంట్ రోజు నుంచే ఎప్పుడెప్పుడు సినిమా వస్తుందా అనేంత రేంజ్‌లో ఎక్స్‌పెక్టేషన్స్‌ను పెంచిన ఈ సినిమా రేపు (డిసెంబర్ 22న) ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా 'సలార్ - సీజ్ ఫైర్' మూవీ జర్నీ గురించి హొంబలే ఫిలిమ్స్ అధినేత విజయ్ కిరగందూర్ ఆసక్తికరమైన విషయాలను తెలియజేశారు..

మేం సలార్ సినిమాను 2021లో ముమూర్తం పెట్టి స్టార్ట్ చేశాం. కానీ తర్వాత కోవిడ్ స్టార్ట్ అయ్యింది. కోవిడ్ రెండు వేవ్స్ కారణంగా సినిమా షూటింగ్ స్టార్ట్ కావటానికి సమయం తీసుకున్నాం. 2022లో పూర్తి స్థాయి షూటింగ్ ప్రారంభమైంది. ఈ ఏడాది జనవరిలో షూటింగ్ పూర్తి చేశాం. తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ స్టార్ట్ చేశాం. ఐదు భాషల్లో సినిమా విడుదల కాబట్టి చాలా జాగ్రత్తలు పాటిస్తూ వచ్చాం. అందులో డబ్బింగ్, సీజీ వర్క్ ఇలా అన్నింటికీ సమయం పట్టింది. అందువల్లనే సినిమాను డిసెంబర్‌లో రిలీజ్ చేస్తున్నాం. ఈ జర్నీనంతా ఓసారి చూసుకుంటే చాలా ఎగ్జయిటింగ్‌గా అనిపిస్తుంది. సూపర్ ఎక్స్‌పీరియెన్స్. మా హొంబలే ఫిలిమ్స్ తొలిసారి తెలుగు హీరో ప్రభాస్‌గారితో వర్క్ చేశాం. మిగిలిన టీమ్ అంతా పాతదే. ప్రశాంత్ నీల్, రవి బస్రూర్, ఆర్ట్ డైరెక్టర్ వీళ్లంతో హొంబలేతో అనుబంధం ఉన్నవాళ్లే.

మేకింగ్ పరంగా ఛాలెంజెస్ అంటే పెద్దగా లేవనే చెప్పాలి. అయితే కెజియఫ్ వంటి భారీ హిట్ మూవీ తర్వాత మా బ్యానర్‌లో ప్రభాస్ నటిస్తుండటం, ప్రశాంత్ నీల్ ఆ సినిమాను డైరెక్ట్ చేస్తుండటంతో సినిమాపై అంచనాలు విపరీతంగా పెరిగిపోయాయి. సలార్ కోసం ఓ కొత్త ప్రపంచాన్ని క్రియేట్ చేశాం. దాని కోసం మేకింగ్ పరంగా ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. మేకింగ్‌లో ఇలాంటి సవాళ్లు తప్ప, మరేం ఎదురు కాలేదు. నేను నిర్మాతగా చేసిన తొలి సినిమా 'నిన్నిందలే'. సెకండ్ మూవీ 'మాస్టర్ పీస్', తర్వాత 'రాజకుమార'. ఇవన్నీ మంచి విజయాలను సాధించాయి. "రాజకుమార" అయితే సూపర్ డూపర్ హిట్. నా నాలుగో సినిమా "కె.జి.యఫ్1" తర్వాత "యువరత్న", కె.జి.యఫ్ 2, "కాంతార" సినిమాలను రూపొందించాను. ఇప్పుడు "సలార్"తో మీ ముందుకు రాబోతున్నాను. ఒక్కో మూవీ ఒక్కో అనుభవాన్ని నేర్పించింది. ప్రతీ విషయం నాకు మంచిగానే అనిపిస్తుంది. తొలి రోజు నేను ఇక్కడ జర్నీ స్టార్ట్ చేసినప్పుడు నిర్మాతగా నాకున్న నాలెడ్జ్‌కి ఇప్పుడు నాకున్న నాలెడ్జ్‌కి చాలా తేడా ఉంది. నెట్ వర్క్ పెరిగింది. ఇక సలార్ విషయానికి వస్తే... ఈ సి8నిమాపై ఉన్న అంచనాలను కచ్చితంగా అందుకుంటుంది!!

మత్స్యకారుడు షూటింగ్ మొదలు పెట్టాడు



యువ సామ్రాట్ నాగ చైతన్య, సక్సెస్ ఫుల్ దర్శకుడు చందూ మొండేటి, ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మిస్తున్న హై బడ్జెట్ చిత్రం 'తండేల్' కొద్ది రోజుల క్రితం గ్రాండ్ గా లాంచ్ అవ్వడం తెలిసిందే. తాజాగా ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఉడిపిలో ప్రారంభమైంది. నాగ చైతన్యతోపాటు ఫైటర్స్ పై యాక్షన్ సీక్వెన్స్ తీస్తున్నారు. నాగ చైతన్య ఈ చిత్రంలో మత్స్యకారునిగా నటిస్తున్నారు. కండలు తిరిగిన దేహం కోసం ఆయన గత కొన్ని నెలలుగా చాలా హార్ట్ వర్క్ చేశారు. పొడవాటి జుట్టు, గడ్డంతో రగ్గడ్ లుక్ లో కనిపిస్తారు. యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో నాగ చైతన్య సరసన సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. పూర్తిగా భిన్నమైన నేపథ్యంలో సాగే ఈ ప్రేమకథకు దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు!!

భావోద్వేగాలతో కూడిన సర్కారు నౌకరి

'నేను పరిచయం చేసిన వెంకటేశ్, మహేశ్, తారక్ గొప్ప పొజిషన్‌లో ఉన్నారు. ఇప్పుడు 'సర్కారు నౌకరి'తో గాయని సునీత కుమారుడు ఆకాశ్‌ని హీరోగా పరిచయం చేస్తున్నాను. తను కూడా పెద్ద హీరోగా నిలబడాలి.' అంటూ ఆకాంక్షించారు ప్రఖ్యాత దర్శకుడు కె.రాఘవేంద్రరావు. ఆకాశ్, భావన జంటగా ఆయన నిర్మించిన చిత్రం 'సర్కారు నౌకరి'. గంగనమోని శేఖర్ దర్శకుడు. జనవరి 1న చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో రాఘవేంద్రరావు మాట్లాడారు. 'దర్శకుడు శేఖర్ తీసిన 'పంచతంత్ర కథలు' నచ్చి పిలిచిమరీ అవకాశం ఇచ్చాను.'సర్కారు నౌకరి' నా తరహా సినిమా కాదు. ఇది భావోద్వేగాలతో కూడిన ప్రయాణం.' అని కె.రాఘవేంద్రరావు చెప్పారు. ఈ సినిమాకు పనిచేసిన అందరికీ మంచి పేరు రావాలని గాయని సునీత ఆకాంక్షించారు.

మాస్ మహా ఈగల్

'ఆయుధంతో విధ్వంసం చేసేవాడు రాక్షసుడు.. ఆయుధంతో విధ్వంసం ఆపేవాడు దేవుడు.. ఈ దేవుడు మంచోడు కాదు.. మొండోడు..' 'ఈగల్' ట్రైలర్ చివర్లో రవితేజ చెప్పే డైలాగ్ ఇది. హీరో కేరక్టరైజేషన్‌కీ, కథకూ దర్పణంలా ఈ డైలాగ్ ఉంది. ట్రైలర్‌తో చూచాయగా కథ చెప్పేశాడు దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని. జనవరి 13న సంక్రాంతి కానుకగా సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేశారు. ట్రైలర్‌ని బట్టి చూస్తే రవితేజ పాత్రలో విభిన్న కోణాలు కనిపిస్తున్నాయి. ఆయన రెండు గెటప్పుల్లో కనిపిస్తున్నారు. ఆద్యంతం యాక్షన్ డ్రామాగా హాలీవుడ్ స్థాయి మేకింగ్ ట్రైలర్‌లో దర్శనమిస్తున్నది. మాస్ ప్రేక్షకులే లక్ష్యంగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టి.జి.విశ్వప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం రవితేజ కెరీర్‌లో మైలురాయిగా నిలుస్తుందని చిత్రబృందం నమ్మకంగా చెబుతున్నది.

నాయుడుగారబ్బాయి రాజుగారమ్మాయి

తన్విక అండ్ మొక్షిక క్రియేషన్స్ పతాకంపై నూతన తారలు రవితేజ నున్న హీరోగా, నేహ జురెల్ హీరోయిన్ గా రూపొందుతున్న చిత్రం 'రాజు గారి అమ్మాయి - నాయుడు గారి అబ్బాయి'. సత్య రాజ్ దర్శకునిగా పరిచయమవుతున్న ఈ చిత్రానికి రామిసెట్టి సుబ్బారావు, ముత్యాల రామదాసు నిర్మాతలు. ప్రముఖ సంగీత దర్శకుడు కోటి తనయుడు రోషన్ సాలూరి ఈ చిత్రానికి సంగీత దర్శకత్వం చేయటం విశేషం!!